సంపుటి :02 సంచిక :97 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

మంగళవారం 27 ,మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 30

## చిల్డ్రన్ హోమ్ నుంచి బాలిక అదృశ్యం

- పర్యవేక్షణ కొరవడిన ఫలితం
- ములుగు జిల్లా కేంద్రంలో ఘటన
- బాలిక దొరికిందన్న డీడబ్ల్యూఓ

– వివరాలు 4వ పేజీలో ..

## 18 మంది మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ పథకానికి స్పందన
- సత్ఫలితాలనిస్తున్న 'నియాద్ నెలనార్'
- గతేడాది నుంచి జనజీవన స్రవంతిలోకి 700 మందికిపైగా నక్సల్స్

– వివరాలు 2వ పేజీలో ..



| సంవత్సరం | లాభాలు (రూ.కోట్లలో) | వా శా |
|---|---|---|
| 2021-22 | 1227 | 30 |
| 2022-23 | 2,222 | 32 |
| 2023-24 | 2412 | 33 |
| 2024-25 | ---- | --- |

ఆర్థిక సంవత్సరం ముగిసి నెలన్నర పూర్తి కావొస్తున్న సింగరేణి యాజమాన్యం లాభాల లెక్కలు తేల్చలేదని, వాటిలో తమ వాటా సంగతి గురించి తేల్చడం లేదని సింగరేణీయులు వాపోతున్నారు. కోల్ ఇండియా పరిధిలోని ఇతర సంస్థలు కార్మికుల సకాలంలో లాభాల్లో వాటా ఇస్తాయని, సింగరేణి పరిధిలో మాత్రం వాటా పంపిణీ యేటా ఆలస్యమవుతూనే ఉందంటున్నారు. సంస్థ గతేడాది 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిందని, గతేడాది కంటే ఉత్పత్తి కాస్త తగ్గినప్పటికీ.. మార్కెట్లో బొగ్గు డిమాండ్ కారణంగా లాభాలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో విద్యాసంవత్సరం ప్రారంభమవుతుందని, తమ వాటా అందజేస్తే పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులకు పనికొస్తాయంటున్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కార్మికుల వాటా ప్రకటించాలని విన్నవిస్తున్నారు.

—అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

- ఆర్థికసంవత్సరం ముగిసి నెలన్నర
- ఇంతవరకు లాభాలు ప్రకటించని సింగరేణి యాజమాన్యం
- వాటా కోసం సింగరేణియుల ఎదురుచూపు
- ఈసారి వాటా పెంచాలని విన్నపం

2లో..

## లాభాల్లో వాటా తేల్చండి!

## ఆగని గుట్కా దందా..!

- హైదరాబాద్ నుంచి రవాణా
- వరంగల్ నగరంలో డంప్
- బీట్ బజార్, డాల్ఫిన్ గల్లీలో విక్రయాలు
- పట్టించుకోని లోకల్ పోలీస్
- టాస్క్ ఫోర్స్ దాడులతో బట్టబయలు
- నెలకు రూ.కోట్లలో అక్రమ వ్యాపారం

4లో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారం యదేచ్ఛగా నడుస్తోంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు వ్యాపారులు పొరుగు రాష్ట్రాల నుంచి గుట్కా, అంబర్ పాకెట్స్ ను తీసుకువచ్చి దందాను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వరంగల్ నగరంలోని బీట్ బజారు, డాలఫిన్ గల్లీలోని పలు హోల్ సేల్ దుకాణాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఈ దందా కొనసాగుతోంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు అడపా దడపా దాడులు చేస్తున్నా అక్రమ వ్యాపారం ఆగడం లేదు. స్థానిక పోలీసుల సహకారంతోనే అక్రమార్కులు వ్యాపారాన్ని మూడు గుట్కాలు, ఆరు అంబర్ పాకెట్స్ గా నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరంగల్ మండిబజార్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు ప్రచారంలో ఉంది. గత అనుభవం, పరిచయాల దృష్ట్యా స్థానిక పోలీసులు సహకారంతో అక్రమ దందాను నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పెద్ద మొత్తంలో సరుకును డంప్ చేసుకుని నగరంలోని హోల్ సేల్ కిరాణా వ్యాపారులకు చేరవేస్తున్నట్లు సమాచారం.

— అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి




## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కన్నుమూత



- కొన్నిరోజులుగా అనారోగ్యంతో సతమతం
- ఉన్నట్టుండి గుండెపోటు.. ఆసుపత్రికి తరలింపు
- అక్కడ చికిత్స పొందుతూ మృతి
- కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ ప్రగాఢ సానుభూతి

2లో..

- చిన్న కోర్పోలు గ్రామంలో వికటించిన నకిలీ డాక్టర్ వైద్యం
- ఎలాంటి అర్హతలు లేకపోయినా చికిత్స
- ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న బాధితుడు
- పోలీసుల ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య మండలి తనిఖీలు
- సూరిపల్లి, చిన్నకోర్పోలు, నెక్కొండలో కలకలం
- ఐదుగురు ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేయనున్నట్లు వెల్లడి
- అవసరం లేని ఇంజక్షన్స్ తో చికిత్స చేసి ప్రజలను మోసం చేస్తున్నట్టు నిర్ధారణ

## ల్యాబ్ టెక్నీషియన్.. డాక్టర్ అవతారం

ల్యాబ్ టెక్నీషియన్ చదివిన ఓ వ్యక్తి డాక్టర్ అవతారం ఎత్తాడు. మూడేళ్ల నుంచి వచ్చి రాని వైద్యం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడు. జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. తెలిసి తెలియని ఇంజక్షన్స్ ఇస్తూ జబ్బు ముదిరేలా చేసి రోగులను తీరా ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో తాజాగా అతని బండారం బయటపడింది. చికిత్స చేసే ఎలాంటి అర్హతలు అతనికి లేవని తనిఖీ అధికారులు గుర్తించారు.



5లో..

— అక్షరదర్బార్, నెక్కొండ

# అందుబాటులో ఉంచాలి

- విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- దుకాణాల్లో తనిఖీలు. రికార్డులు, బిల్లు బుక్కులు, ఈ- పాస్ మిషన్ల పరిశీలన

అక్షరదర్బార్, హసన్ పర్తి: ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.





# లాభాల్లో వాటా తేల్చండి !

- ఆర్థికసంవత్సరం ముగిసి నెలన్నర
- ఇంతవరకు లాభాలు ప్రకటించని సింగరేణి యాజమాన్యం
- వాటా కోసం సింగరేణియుల ఎదురుచూపు
- ఈసారి వాటా పెంచాలని విన్నపం

**ఆర్థిక సంవత్సరం ముగిసి నెలన్నర పూర్తి కావొస్తున్న సింగరేణి యాజమాన్యం లాభాల లెక్కలు తేల్చలేదని, వాటిలో తమ వాటా సంగతి గురించి తేల్చడం లేదని సింగరేణీయులు వాపోతున్నారు. కోల్ ఇండియా పరిధిలోని ఇతర సంస్థలు కార్మికుల సకాలంలో లాభాల్లో వాటా ఇస్తాయని, సింగరేణి పరిధిలో మాత్రం వాటా పంపిణీ యేటా ఆలస్యమవుతూనే ఉందంటున్నారు. సంస్థ గతేడాది 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిందని, గతేడాది కంటే ఉత్పత్తి కాస్త తగ్గినప్పటికీ.. మార్కెట్లో బొగ్గు డిమాండ్ కారణంగా లాభాలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో విద్యాసంవత్సరం ప్రారంభమవుతుందని, తమ వాటా అందజేస్తే పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులకు పనికొస్తాయంటున్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కార్మికుల వాటా ప్రకటించాలని విన్నవిస్తున్నారు.**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి**

గత ఆర్థిక సంవత్సరం గడిచి నెలన్నర పూర్తి కావొస్తున్నది. 2024-25 సంవత్సరానికి సంబంధించిన లాభాలు ఎంత వచ్చాయన్నది సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ప్రకటించలేదు. సంస్థ గతేడాది ఏడాది 72



మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకుంది. లక్ష్యంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. అంతకుముందు ఏడాది కంటే గడిచిన సంవత్సరం ఉత్పత్తి తక్కువగా సాధించినా, వ్యాపారం మెరుగ్గానే సాగింది. లాభాలకేం కొదువ లేదు. సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,412 కోట్లు లాభాలు సాధించింది. గతేడాదిలో అంతకంటే ఎక్కువగానే లాభాలు గడించిందనే అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ మార్కెట్లో బొగ్గుకు డిమాండ్ భారీగా ఉంది. వినియోగదారులకు సంస్థ భారీ గానే బొగ్గు రవాణా చేసింది.

**- కార్మికుల వాటాపై ఆశలు..**

యాజమాన్యం లాభాలు ప్రకటిస్తే.. తమకు చెల్లించే వాటాలపైనా స్పష్టత వస్తుందని సింగరేణీయులు ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల విద్యాసంవత్సరం ప్రారంభం కానుండటంతో పిల్లల చదువులు, ఇతర ఖర్చులకు లాభాల వాటా ఉపయోగపడుతుందనే ఆలోచనలో ఉన్నారు. సింగరేణి గత ఏడాది కార్మికులకు 33 శాతం లాభాల వాటా ప్రకటించింది. కార్మికుల ఖాతాల్లో సంస్థ ఈమేరకు రూ.795 కోట్లు జమ చేసింది. ఈసారి అంతకంటే ఎక్కువగా లాభాలు వచ్చే అవకాశం ఉండటంతో యాజమాన్యం వాటా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం కార్మికులు వ్యక్తం చేస్తున్నారు.

**- లాభాల ప్రకటనపై కసరత్తు..**

ప్రస్తుతం సింగరేణి లాభాలు ప్రకటించేందుకు సింగరేణి ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏ పరిశ్రమైనా ఆర్థిక సంవత్సరం ముగిసిన వెంటనే ప్రకటన ఇస్తుందని, సింగరేణి మాత్రం యేటా ఆలస్యం చేస్తూ వస్తుందని కార్మికులు చెప్తున్నారు. లాభాల ప్రకటనకు రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, కానీ.. ప్రకటనలో జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదంటున్నారు. యాజమాన్యానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి త్రైమాసిక లాభాలు ప్రకటించే ఆనవాయితీ కూడా ఉంది. కోల్ ఇండియా కూడా మూడు నెలలకు ఒకసారి ఆర్థిక లావాదేవీలపై ప్రకటన ఇస్తుంది.



# 18 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వివరాలు వెల్లడించిన సుక్మా ఎస్పీ
- ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ పథకానికి స్పందన
- సత్ఫలితాలనిస్తున్న 'నియాద్ నెలనార్'
- గతేడాది నుంచి జనజీవన స్రవంతిలోకి 700 మందికిపైగా నక్సల్స్



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఛత్తీస్ గఢ్ లో 18 మంది యావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో సుమారు పది మంది తలలపై రూ.38 లక్షల రివార్డు ఉన్నది. సూక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ వివరాలు వెల్లడించారు. సీఆర్పీఎఫ్ అధికారులతో కలిసి మంగళవారం సుక్మా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నక్సల్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిష్ఠాత్మకంగా 'నియాద్ నెలనార్' పథకాన్ని అమలు చేస్తున్నది. పథకం ద్వరా లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తున్నది. మావోయిస్టుల అరాచకాలకు తాళలేక ఒకవైపు, ప్రభుత్వ పథకానికి ఆకర్షితులైన 18 మంది మావోయిస్టులు తాజాగా సుక్మా పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో పీఎల్జీఏ బెటాలియన్1 కమిటీ సభ్యులు మడ్కం ఆయతా, భాస్కర్ అలియాస్ భోగం లఖా ఉన్నారు. వీరిద్దరి తలపై రూ.8 లక్షల చొప్పున రివార్డు ఉన్నది. అలాగే మావోయిస్టు పార్టీ సభ్యులు మడ్కం కమ్లు, లక్ష్మణ్ అలియాస్ మద్వి చన్ను కూడా ఉన్నారు. వీరి తలపై రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉంది. అలాగే లొంగిపోయిన మరో ఆరుగురి తలలపై రూ.2 లక్షల చొప్పున రివార్డు ఉంది. లొంగిపోయిన ఒక్కో వ్యక్తికి రూ.50,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుంది. వారి పునరావాసానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తుంది. గతేడాది నుంచి అక్కడి ప్రభుత్వం 'నియాద్ నెలనార్' పథకాన్ని అమలు చేస్తుండగా, ఆ పిలుపునందుకుని సుమారు 700 మందికిపైగా నక్సల్స్ జన జీవన స్రవంతిలోకి కలిశారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

- కొన్నిరోజులుగా అనారోగ్యంతో సతమతం
- ఉన్నట్టుండి గుండెపోటు.. ఆసుపత్రికి తరలింపు
- అక్కడ చికిత్స పొందుతూ మృతి
- కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ ప్రగాఢ సానుభూతి

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ (57) హఠాన్మరణం చెందారు. గత కొన్నిరోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఆయనకు ఉన్నట్టుండి గుండెపోటు వచ్చింది. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆయన్ను హైదరాబాద్లోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్కు తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచారు. గెలిచిన కొద్దిరోజుల తర్వాత ఆయన బీఆర్ఎస్లో చేరారు. తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి రాములునాయక్ చేతిలో ఓటమి చవిచూశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీలో మదన్లాల్కు మంచి నేత అనే పేరున్నది. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఆయన మాస్లీడర్గానే పేరు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ నాయకత్వం సంతాపం వ్యక్తం చేసింది. వైరా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారని కొనియాడింది. మదన్లాల్ మృతిపై సీఎం రేవంత్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# విద్యుదాఘాతంతో గేదె మృతి

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన కావటి అరవింద్ కు చెందిన సూడి గేదె రోజు మాదిరిగానే గ్రామంలో మేతకు వెళ్లి తిరిగి సోమవారం సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో మచ్చ సీతారాములు ఇంటి ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైర్లు ఫెయిల్ కావడంతో విద్యుత్ షాకుకు గురై సూడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని యజమాని అరవింద్ కన్నీరు మున్నీరుగా విలపించారు.





# హలో మాదిగ.. ఛలో వరంగల్

**ర్యాలీని విజయవంతం చేయాలి**

**కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి మాదిగ**



అక్షర దర్బార్, కాటారం :భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డుని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకని ఈనెల 31వ తేదీనా వరంగల్ నగరానికి వస్తున్న శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలికేందుకు నిర్వహించే ర్యాలీని కాటారం మండలంలోని ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు, మాదిగ సోదరులంతా తరలి రావాలని మంతెన చిరంజీవి మాదిగ కోరారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిరంజీవి మాట్లాడుతూ మాదిగ జాతి ఔన్నత్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు ను ప్రకటించడం మాదిగ జాతిని తలెత్తుకునేలా చేసిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,నాయకులు మంతెన కరుణాకర్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమంతో దేశాభివృద్ధి సాధ్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నర్సంపేట, ఖానాపూర్ మండలాల మహిళా సమాఖ్య మహాజన సమావేశాలు




అక్షర దర్బార్, ఖానాపూర్/నర్సంపేట : మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉన్నారు. మంగళవారం నర్సంపేట, ఖానాపూర్ మండలాల మహిళా సమాఖ్య మహాజన సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నర్సంపేట మండలం మహిళ సంఘాలకి రూ.18 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను , ఖానాపూర్ మండల సమాఖ్య సభ్యులకు రూ.10 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

# అమావాస్య అన్నదానం

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన నారాయణరెడ్డి**



అక్షరదర్బార్, హనుమకొండ: శ్రీ భద్రకాళి వీరభద్ర సేవ సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం హనుమకొండ బాలసముద్రంలో రిటైర్డ్ హెచ్ఎం బీరం నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఉన్న బాటసారులకు భోజనం అందించడం మానవతా విలువలకు నిదర్శనం అన్నారు. సమితి వ్యవస్థాపకుడు పిన్నా శివకుమార్ అలోచన మేరకు ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ తో పాటు కొంతమంది పాత్రికేయులు కూడా అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషకరం అన్నారు. నిర్వాహకులు పిన్నా శివకుమార్ మాట్లాడుతూ.. అమావాస్య రోజు 300 మందికి అన్నప్రసాదం అందించామన్నారు. కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహకులు నల్లా దిలీప్, వల్లాల వెంకటరమణ, కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి యస్ శ్రీధర్, చోల్లేటి శ్రీధర్, ఉప్పుల అనిల్ కుమార్ గౌరిశెట్టి ధనుంజయ, ఉల్లెంగుల మహేష్, పి విష్ణువర్ధన్, రామ్మోహన్, పాములపర్తి కేశవ్ కుమార్, రాంరాజ్, వలిశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా ఇందిరమ్మ ఇండ్లు

అక్షర దర్బార్, పరకాల : ప్రణాళికాబద్ధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలని పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ అన్నారు. మంగళవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిర్మాణంలో లబ్ధిదారులకు ఎక్కువ ఖర్చు కాకుండా సూచించిన రేట్లకు కొనుకోలు చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ జి.వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ ఆకాంక్ష, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# యువకుడి మృతికి కారణమైన ఐదుగురి అరెస్టు

అక్షర దర్బార్,తొర్రూరు : యువకుడి మృతికి కారణమైన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తొర్రూరు ఎస్సై ఉపేందర్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఈనెల 23న ఖమ్మం- వరంగల్ జాతీయ రహదారి సమీపంలోని చెర్లపాలెం క్రాస్ రోడ్డు వద్ద అర్ధరాత్రి మద్యం మత్తులో యువకుల మధ్య జరిగిన ఘర్షణలో మాటేడు గ్రామానికి చెందిన శివకుమార్ అనే యువకుడు తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ మరణించారు. ఈ కేసులో పత్తేపురం, తొర్రూరు, పెద్దముప్పారం గ్రామాలకు చెందిన తిరుపతి అజయ్, తిరుపతి ప్రదీప్, తిరుపతి సంతోష్, దాసరి రాజు, ఎండీ. సుఫియాన్ అనే యువకులపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు

అక్షర దర్బార్, నర్సంపేట : టీజీఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపోలో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల ప్రగతి చక్రం అవార్డులను మంగళవారం పంపిణీ చేశారు. డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు కండక్టర్లు సంతోష్, స్రవంతి, రమేష్, సుమీలు, డ్రైవర్లు అశోక్ రెడ్డి, మెకానిక్ రవి, రమేష్ కు డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి డిపో ఆదాయానికి కృషి చేసినందుకు వారికి ప్రగతి చక్రం అవార్డు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ ,ఎంఎఫ్ ప్రభాకర్, సూపర్వైజర్లు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వేముల రమేష్



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వేముల రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేముల రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రెండోసారి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం పనిచేస్తానని అన్నారు.

# నాగూర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల సదాశివ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ మనోహర్ అనారోగ్యంతో పరకాలలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. కార్యక్రమంలో పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



అక్షర దర్బార్, నర్సంపేట : విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు.మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర విత్తన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు.వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు,బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకుఅందించాలనిసూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.



# పెద్దమ్మ చెరువుకు గండి

- చేపల మృత్యువాత
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి : మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువులో ఇద్దరు వ్యక్తులు. మొగుళ్ళ పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు, ఇరిగేషన్ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా. వారి వ్యవసాయ భూములవద్దకు పైపులైన్ వేసుకునేందుకు మొగుళ్ళ పల్లి పెద్దమ్మ చెరువుకు గండికొట్టి పైపులైన్ వేసుకున్నారనీ. గండి కొట్టడం కారణంగా చెరువులోని నీరంతా వృధాగా బయటకు వెళ్లడంతో చెరువులోని ఎదిగిన చేపలు మృత్యువాత పడి రెండు లక్షల రూపాయలు నష్టపోయామని అంతేకాకుండా చెరువులో సీడ్ చేపలు వేసేందుకు నీళ్లు లేకుండా చేసారాని వారిపై చట్టరీత్య చర్యలు తిసుకోవాలని. అధికారుల అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా జేసీభితో చెరువుకు గండికోట్టీ పైపులైన్ వేసి చెరువు గండిని పూడ్చి నీరు లేకుండా చేసారని. దీనికి కారణమైన మొగుళ్ళ పల్లి గ్రామానికి చెందిన మాదారపు (డిష్) శంకర్, ఇరుపాల రాజేశ్వర్ రావు లపై. మొగుళ్ళ పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాయిశెట్టి రమేష్, డైరెక్టర్. నీరటి మహేందర్ వనం ఓదెలు కలసి మొగుళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ కు వెల్లి చెరువుకి గండికోట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

### చెరువులో నీరులేని ప్రదేశంలో వ్యవసాయం కోసం పైపులైన్ వేశాం : రైతు ఇరుపాల రాజేశ్వర్ రావు

మొగుళ్ళ పల్లి గ్రామ శివారులోని పెద్దమ్మ చెరువు నుండి మా వ్యవసాయ భూమివద్దకు పైపులైన్ వేసుకున్నది నిజమే కానీ పైపులైన్ వేసినచోట నుండి చేపలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నీరు బయటకు వెళ్లలేని ప్రదేశంలో పెద్దవాగు నుండి చెరువు మీదుగా పైపులైన్ వేశాం. గండి కొట్టిన చోట మరమ్మతులు చేశాం..



# ఆగని గుట్కా దందా..?



- హైదరాబాద్ నుంచి రవాణా
- వరంగల్ నగరంలో డంప్
- బీట్ బజార్, డాల్ఫిన్ గల్లీలో విక్రయాలు
- పట్టించుకోని లోకల్ పోలీస్
- టాస్క్ ఫోర్స్ దాడులతో బట్టబయలు
- నెలకు రూ.కోట్లలో అక్రమ వ్యాపారం



(అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి) ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారం యదేచ్ఛగా నడుస్తోంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు వ్యాపారులు పొరుగు రాష్ట్రాల నుంచి గుట్కా, అంబర్ పాకెట్స్ ను తీసుకువచ్చి దందాను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వరంగల్ నగరంలోని బీట్ బజారు, డాలఫిన్ గల్లీలోని పలు హోల్ సేల్ దుకాణాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఈ దందా కొనసాగుతోంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు అడపాదడపా దాడులు చేస్తున్నా అక్రమ వ్యాపారం ఆగడం లేదు. స్థానిక పోలీసుల సహకారంతోనే అక్రమార్కులు వ్యాపారాన్ని మూడు గుట్కాలు, ఆరు అంబర్ పాకెట్స్ గా నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### హైదరాబాద్ నుంచి రవాణా..?

వరంగల్ మండిబజార్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు ప్రచారంలో ఉంది. గత అనుభవం, పరిచయాల దృష్ట్యా స్థానిక పోలీసులు సహకారంతో అక్రమ దందాను నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పెద్ద మొత్తంలో సరుకును డంప్ చేసుకుని నగరంలోని హోల్ సేల్ కిరాణా వ్యాపారులకు చేరవేస్తున్నట్లు సమాచారం. హోల్ సేల్ వ్యాపారులు చిరు వ్యాపారం చేసే వ్యక్తులకు కిరాణా వస్తువులతో సమానంగా పొగాకు ఉత్పత్తులను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసుల నిర్లక్ష్యం కారణంగా వ్యాపారులు ఇష్టారాజ్యంగా అక్రమ దందాను నడిపిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

### రూ.కోట్లలో వ్యాపారం..!

నిషేధత పొగాకు ఉత్పతుల ద్వారా అక్రమార్కులు నెలకు సుమారు రూ.5 కోట్ల అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కిరాణ షాపు లు, పాన్ షాప్ ల ద్వారా గుట్కాలు, అంబర్ పాకెట్స్ అధిక ధరలకు విక్రయిస్తూ పెద్ద మొత్తంలో దోపిడీకి దిగుతున్నట్లు సమాచారం. ఇటీవల టాస్క్ ఫోర్స్ టీం పలు చోట్ల మెరుపు దాడులు నిర్వహించి సుమారు రూ. 9 లక్షల సరుకును సీజ్ చేసారు. పలువురు వ్యాపారులపైనా కేసులు నమోదు చేసా రు. అయితే టాస్క్ ఫోర్స్ టీం సదరు వ్యాపారులు, రవాణాదారులను పట్టుకుని విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగిస్తారు. కొన్ని కేసుల్లో ఇది అక్కడి పోలీసులకు, అక్రమార్కులకు మధ్య ఒప్పందం కుది రే పరిస్థితులకు దారి తీస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అక్రమార్కులు రెచ్చిపోయి మరీ వ్యా పారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పోలీస్ బాస్ స్పందించి అక్రమ వ్యాపారానికి అ డ్డుకట్ట వేయాలనే డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి.




# వరదలొచ్చే ప్రదేశాలను గుర్తించాలి

- విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి
- నేర సమీక్ష సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ డా శబరీష్

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా ఎస్పీ డా శబరిష్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఫైల్ అప్డేట్ చేయాలని అన్నారు. రానున్నది వర్షాకాలమైనరిదున వరదలు వచ్చే ప్రదేశాలను గుర్తించి ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక తీర ప్రాంత గ్రామాల్లో అప్రమత్తంగా ఉంటూ, ఎల్లవేళలా పరిస్థితులను పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీసీఆర్బీ డీఎస్పీ కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్ , ఎస్బి ఇన్ స్పెక్టర్ శంకర్, ఏటూరునాగారం, వెంకటాపురం, పస్రా సీఐలు శ్రీనివాస్, కుమార్, రవీందర్, ఎస్సైలు వెంకటేశ్వరరావు, సతీష్, కమలాకర్, శ్రీకాంత్ రెడ్డి, తాజుద్దీన్, టీవీఆర్ సూరి, వెంకటేష్, రాజ్ కుమార్, కృష్ణ ప్రసాద్, తిరుపతి, జగదీష్, ఐటీ కోర్ టీం, డీసీఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపురం తహసీల్దార్ గా వేణుగోపాల్



అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు): వెంకటాపురం మండల తహసిల్దార్ గా మేడ వేణుగోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కన్నాయిగూడెం మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. కాగా గతంలో ఇక్కడ తహసీల్దార్ గా బాధ్యతలు నిర్వహించిన లక్ష్మీ రాజయ్య భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ మీనుగు మహేందర్, ఎమ్మార్ఐ మల్లయ్య, సిబ్బంది తహసీల్దార్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# చిల్డ్రన్ హోమ్ నుంచి బాలిక అదృశ్యం

- పర్యవేక్షణ కొరవడిన ఫలితం
- ములుగు జిల్లా కేంద్రంలో ఘటన
- బాలిక దొరికిందన్న డీడబ్ల్యూఓ




అక్షరదర్బార్, ములుగు: సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న చిల్డ్రన్ హోమ్ నుంచి ఓ బాలిక అదృశ్యమైనట్లు తెలిసింది. కొన్నేళ్ల నుంచి చిల్డ్రన్ హోమ్ లో ఉంటున్న ఓ మైనర్ బాలిక సోమవారం రాత్రి ఈ చిల్డ్రెన్ హోమ్ నుంచి బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం రక్షణగా, సీసీ కెమెరాల నిఘా ఉండే చిల్డ్రన్ హోమ్ నుంచి ఓ మైనర్ బాలిక బయటకు వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. మంగళవారం సదరు బాలిక ఆచూకీని మహిళా సంక్షేమ శాఖ అధికారులు కనుగొన్నట్లు కూడా తెలిసింది. అయితే నిరంతరం నిఘా నీడలో ఉండాల్సిన ప్రభుత్వ చిల్డ్రన్ హోమ్ లో పర్యవేక్షణ లోపించడం వల్లే బాలిక అదృశ్యానికి దారి తీసినట్లు ప్రచారం జరుగుతోంది. బాలిక అదృశ్యంపై జిల్లా సంక్షేమ అధికారి శిరీషను 'అక్షరదర్బార్' ఫోన్ ద్వారా సంప్రదించగా అదృశ్యమైన బాలిక దొరికిందని అన్నారు.

## రమాబాయి అంబేద్కర్ కు

# ఘన నివాళి



అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో మంగళవారం మాతా రమాబాయి భీం రావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై రమాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలు బహుజన బిడ్డల కోసం తన బిడ్డల ప్రాణాలను త్యాగం చేసిన మాతృమూర్తి రమాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, నాయకులు అంబేద్కర్ వాదులు గుర్రం తిరుపతి పాముకుంట్ల చందర్ గుర్రం సుస్రత్ రేనుకుంట్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ చిల్లరరాజకీయాలు

# మానుకోవాలి

### కేటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భరత్ రెడ్డి



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి : సిరిసిల్లలో కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్, బీఆర్ఎస్ నాయకులు స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై కేటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, ప్రధాన కార్యదర్శి అశోక్ , భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అని చెప్పుకుని గద్దె ఎక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రౌడీ పాలన చేస్తూ ప్రశాంతంగా ఉన్న నాయకులపై దాడులకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు.





# గంజాయి అక్రమ రవాణాకు బ్రేక్

### అడ్డుకున్న శాయంపేట పోలీసులు

### 6కేజీల ఎండు గంజాయి స్వాధీనం

అక్షర దర్బార్,శాయంపేట : గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నట్టు సిఐ పి. రంజిత్ రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మంగళవారం ఎస్సై జె.పరమేశ్వర్ సిబ్బందితో మందారిపేట సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్కడే బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద ఉన్న బ్యాగ్ లో మొత్తం 6.085 కేజీల ఎండు గంజాయి లభించిందని దాని విలువ దాదాపు రూ.3,10,000 ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితుడు సయ్యద్ షారుఖ్ జాకీరుద్దీన్ అహ్మద్ ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉదేశ్యంతో ఒడిషాకు చెందిన జితేంద్ర కుమార్ నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకి అమ్ముకోనేవాడు. కాగా, నిందితుడిని అదుపులోకి తీసుకోగా, జితేంద్ర కుమార్ పరారీలో ఉన్నట్లు సిఐ పి.రంజిత్ రావు తెలిపారు.

## దామెర పీహెచ్ సీలో

# వైద్య సిబ్బంది కొరత

### డీఎంహెచ్ఓకు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నేతలు

అక్షర దర్బార్, పరకాల : దామెర పీహెచ్ సిలో వైద్య సిబ్బంది కొరతపై దామెర మండల బిజెపి అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గురుజాల శ్రీరామ్ రెడ్డి, బత్తుల సుమంత్ కలిసి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్యకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో వైద్య సిబ్బంది కొరతతో ప్రజలకు తగిన వైద్య సేవలు అందడం లేదని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది డిప్యుటేషన్ పై వెళ్లడంతో గ్రామీణ ప్రాంతాల వారికి తగిన వైద్యం అందడం లేదని జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడంతో సానుకూలంగా స్పందించి వైద్య సిబ్బందిని నియమిస్తానని డి ఎం హెచ్ ఓ తెలిపినట్లు తెలిపారు.

## ల్యాబ్ టెక్నీషియన్..

# డాక్టర్ అవతారం

- చిన్న కోర్పోలు గ్రామంలో వికటించిన నకిలీ డాక్టర్ వైద్యం
- ఎలాంటి అర్హతలు లేకపోయినా చికిత్స
- ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న బాధితుడు
- పోలీసుల ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య మండలి తనిఖీలు
- సూరిపల్లి, చిన్నకోర్పోలు, నెక్కొండలో కలకలం
- ఐదుగురు ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేయనున్నట్లు వెల్లడి
- అవసరం లేని ఇంజక్షన్స్ తో చికిత్స చేసి ప్రజలను మోసం చేస్తున్నట్టు నిర్ధారణ

అక్షరదర్బార్, నెక్కొండ



ల్యాబ్ టెక్నీషియన్ చదివిన ఓ వ్యక్తి డాక్టర్ అవతారం ఎత్తాడు. మూడేళ్ల నుంచి వచ్చి రాని వైద్యం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడు. జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. తెలిసి తెలియని ఇంజక్షన్స్ ఇస్తూ జబ్బు ముదిరేలా చేసి రోగులను తీరా ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో తాజాగా అతని బండారం బయటపడింది. చికిత్స చేసే ఎలాంటి అర్హతలు అతనికి లేవని తనిఖీ అధికారులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చర్లతండా (చెరువుముందర తండా)కు చెందిన అజ్మీర తులస్య అలియాస్ తుల్చా (50) రైతు. వ్యవసాయ పనుల అనంతరం ఒళ్లు నొప్పులు వచ్చి నీరసంగా ఉండటంతో గత ఏప్రిల్ 7న సమీపంలోని చిన్న కోర్పోలు గ్రామంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహిస్తూ తమ తండాకు వచ్చే బర్మావత్ మోహన్ ని సంప్రదించాడు. దీంతో తుల్చా ఇంటి వద్ద మోహన్ ఆయన తొంటికి ఇంజక్షన్స్ వేశాడు. అది గడ్డకట్టి తీవ్రమైన నొప్పి, జ్వరం రావడంతో మళ్లీ సంప్రదించగా తుల్చా ఇంటి వద్దనే మరోసారి ఆయనకు సెలైన్ పెట్టాడు. అయినా తగ్గకపోవడంతో చిన్నకోర్పోలులో మోహన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కు వెళ్లగా తుల్చాకు నొప్పి, గడ్డ ఉన్న స్థలంలో ప్రయోగాత్మకంగా వివిధ రకాల ఇంజక్షన్స్ ఇచ్చాడు. సెలైన్లు కూడా పెట్టి చికిత్స చేయటంతో సమస్య జటిలమైంది. దీంతో హుటాహుటిన గత ఏప్రిల్ 12న నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అత్యవసర పరిస్థితుల్లో తుల్చా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని గుర్తించిన డాక్టర్లు ఎమర్జెన్సీగా రెండుసార్లు ఆపరేషన్ నిర్వహించి తొంటి, తొడ, కాలికి సోకిన ఇన్ఫెక్షన్ తొలగించారు. తర్వాత ఆరోగ్య పరిస్థితి కాస్త కుదుటపడటంతో రోజు డ్రెస్సింగ్ లు నిర్వహించాలని చెప్పి డిశ్చార్జ్ చేశారు.

### - తొర్రూరులో మరోసారి..

ఇంటి వద్ద చికిత్స పొందుతున్నా ఇన్ఫెక్షన్ తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు తుల్చాను మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ ను సంప్రదించారు. దీంతో తొర్రూర్ లోని ఆసుపత్రిలో తుల్చాకు మరోసారి ఆపరేషన్ జరిగింది. సుమారు నెలరోజుల చికిత్స తర్వాత తన భర్త ఆరోగ్యం కుదుటపడిందని, ఆర్ఎంపీ మోహన్ వచ్చిరాని వైద్యం చేయడం వల్ల వికటించి సెప్టిక్ అయి తన భర్త నరకం చూశాడని, చావు అంచుల వరకు వెళ్లి తిరిగి దేవుడి దయ వల్ల బతికాడని తుల్చా భార్య అజ్మీర బుజ్జి తెలిపారు. ప్రస్తుతం ఎటువంటి పనిచేయలేక తన భర్త ఇంటి వద్ద ఉంటున్నాడని, ఆర్ఎంపీ బర్మావత్ మోహన్ చికిత్స వల్లే అనర్ధాలు జరిగాయని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తన బంధువుల సహాయంతో నెక్కొండ పోలీసు స్టేషన్ లో, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కి ఫిర్యాదు చేశారు . ఈ మేరకు నెక్కొండ పోలీసులు నకిలీ వైద్యుడు బర్మావత్ మోహన్ పై కేసు నమోదు చేశారు. జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి, వరంగల్ జిల్లా తెలంగాణ వైద్య మండలి సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో తెలంగాణ వైద్య మండలి సభ్యులు నెక్కొండ మండలంలోని చిన్నకోర్పోలులో బర్మావత్ మోహన్ నిర్వహిస్తున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో మంగళవారం తనిఖీలు జరిపారు.

### సూరిపల్లి, నెక్కొండలో...

**నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామంలో మహేశ్వర్ క్లినిక్, నెక్కొండ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న లావణ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్, అమ్మ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, రుద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో కూడా తెలంగాణ వైద్య మండలి సభ్యులు తనిఖీలు నిర్వహించారు. వీటి నిర్వాహకులు ఎం రమేష్, రమేష్ , డి అశోక్, బి రవిలు గతంలో కాంపౌండర్లుగా పనిచేసి వచ్చిన కొద్దిపాటి జ్ఞానంతో గ్రామీణ ఆదర్శ వైద్యులమని గోడలపై రాసి చట్టవిరుద్ధంగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో బెడ్స్ ఏర్పాటు చేసి సెలైన్స్ పెట్టడంతోపాటు అశాస్త్రీయ పద్ధతుల్లో ప్రమాదకరమైన ఇంజక్షన్స్ ఇస్తున్నట్టు వైద్య మండలి సభ్యులు గుర్తించారు. తనిఖీల్లో టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి నరేష్ కుమార్, వరంగల్ జిల్లా హెచ్ఆర్డీఏ అధ్యక్షుడు, ఐఎంఏ ఆంటీ క్వాకరి కమిటీ సెక్రటరీ డాక్టర్ కే వెంకటస్వామి, డాక్టర్ టి నవీన్, నెక్కొండ ఎస్సై మహేందర్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.**

బర్మావత్ మోహన్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చదివి డాక్టర్ అవతారం ఎత్తాడని, ఎటువంటి జ్ఞానం లేకుండా మూడేళ్ల నుంచి వచ్చి రాని వైద్యం చేస్తూ అమాయక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడని గుర్తించారు. తెలిసి తెలియని ఇంజక్షన్స్ ఇస్తూ జబ్బు ముదిరేలా చేసి జనాన్ని ప్రైవేటు ఆసుపత్రులకు పంపుతున్నాడని మోహన్ కు చికిత్స చేసే అర్హతలు లేవని గుర్తించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915